ఆధునిక విప్లవంలో యువ నాయకత్వం

ప్రస్తుతం ప్రపంచంలో అతిముఖ్యమైన అపూర్వమైన పోటీ ఒకటి సాగుతున్నది. యువజనుల, ముఖ్యంగా వర్ధమాన దేశాల యువజనుల హృదయాలను చూరగొనడానికి జరిగే పోటీ ఇది. స్వర్గీయ ప్రెసిడెంటు కెనెడీకి ఈ విషయంలో గొప్ప ఆసక్తి ఉండేది. ఆయన తన జీవిత కాలంలో ప్రపంచ యువజనుల ప్రతినిధి అయినాడు. అయితే ఆయన ఉంచగా ఈ సంగతి ఎవరూ గుర్తించలేదు. ఇది చాల ముఖ్యమైనది. వచ్చే 5, 10, 20 ఏళ్ళలో ప్రపంచంలో దీని ప్రభావం గొప్పగా ఉండవచ్చునని నా నమ్మకం.

నేటి ప్రపంచంలో క్రమానుగత మార్పుకి హామీలేదు. అది జరగవచ్చు. కాని. దానిమీద ఎవరూ ఆధారపడరు. ముఖ్యంగా వర్ధమాన దేశాలలో శతాబ్దాల తెరమరుగు నుంచి ఆధునికానికి పరుగిడాలని చూస్తున్నారు.

నేటి ప్రపంచపు అనిశ్చిత వాతావరణంలో యువజనుల గుణగణాలకు విశేష ప్రాధాన్యం ఉన్నది. వారు వారి దేశాలలో

రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ

అనే, వారి భావాలకు చాలా ముఖ్యం.

అవన్నీ అలా ఉంచి, నేటి యువజనులకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది. వారి సంఖ్యనుబట్టి వారికిది వచ్చింది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో వారే అధిక సంఖ్యలో ఉన్నారు.

ఉదాహరణకు, పాకిస్తాన్ జనాభాలో 60 శాతం 25 సంవత్సరాలలోపువారు. కాంగోలో 54 శాతం 25 ఏళ్ళలోపువారు. టాంగానికాలో 62 శాతం ఈ వయసు లోపువారు.

అమెరికా, కెనడా దేశాలమొత్తం జనాభాకు రెట్టింపు జనాభా సంఖ్యగల ఇండియాలో 46 కోట్ల జనాభాకుగాను 60 శాతం 25 ఏళ్ళలోపు ప్రాయంలో ఉన్నారు. అనేక వర్ధమాన దేశాలలో ఇదేవిధంగానూ ఇంకా ఎక్కువ శాతంలోనూ ఉన్నారు.

ఈ సంఖ్యలో పిల్లలు కూడా ఉన్నారు. అయితే యూనివర్శిటీవిద్యార్థులు కూడా ఇందులో చేరుతున్నారు. నేటి ప్రపంచంలో విద్యార్థుల శక్తి అమోఘమైనది.

ఉదాహరణకి 1956 నాటి హంగరీ విప్లవోద్యోగస్థుల నాయకత్వాన జరిగింది. సోవియట్ టాంకులువచ్చి ఆ విప్లవాన్ని అణచివేసినప్పటికీ, అది ప్రపంచ ప్రసిద్ధమైంది. అంతర్జాతీయ కమ్యూనిజాన్ని కుంగటివేళ్ళతో కదిలించిన విప్లవంఅది. మళ్ళీ ఆ పాత పద్ధతి అక్కడ ఎన్నటికీ ఉండదు.

అదే సంవత్సరం జార్జియా విద్యార్థులు తిరుగుబాటు తెచ్చారు హంగరీలో జరిగినట్టు తక్కువ రక్తపాతంతో ఎక్కువ విజయం సాధించారక్కడ.

తరువాత జాటిన్ అమెరికా: అప్పటి ప్రెసిడెంట్ నిక్సన్ పేరులో విద్యార్థులు అల్లరి పెట్టినప్పుడు అమెరికా ఆశ్చర్య చకితులై ఆ సంఘటనను గుర్తుకోలేకపోయారు. వెనిజుయెలాలో యువకారును విద్యార్థులు ద్రర్లలు అనప్పుడు అట్లానే అనుకొన్నారు. ఆ తరువాత కొద్ది కాలానికే ఆపాలో విద్యార్థుల అల్లరి కారణంగా ప్రెసిడెంటు బ్రెసెన్ హోవర్ ప్రయాణం రద్దుకావలసివచ్చింది. ఆ విమర్శ జపాను ప్రధాని కిషి రాజీనామాకూడా చేయవలసివచ్చింది.

అనంతరం రెండేళ్ళకు దక్షిణ కొరియా రాజధానిలోజరుగుతుంది విద్యార్థులు తిరుగుబాటు తెచ్చారు ఈసంఘర్షణలో 100 మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. సింగ్మన్ రీ ప్రభుత్వం పడిపోయింది.

టర్కీలో విద్యార్థులు మిలిటరీ పుట్లూ తిరుగుబాటు చేయగా మెండెరెస్ ప్రభుత్వం పడిపోయింది. క్రిందటి సంవత్సరం దక్షిణవియత్నాంలోడియంకు పదవీచ్యుతమవటానికి కారణమైన విప్లవోద్యమంలో కూడా విద్యార్థులు ప్రముఖ పాత్ర నిర్వహించారు.

ఈసంవత్సరంజనవరిలో పెనామాలో అమెరికన్ పెనామా విద్యార్థులచర్యలు సంఘర్షణలకు దారితీసి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికా, పెనామాల మధ్య దౌత్యసంబంధాలు దెబ్బతినిపోయాయి.

ప్రపంచ రాజకీయ రంగంలో విద్యార్థుల ప్రభావం ఎటువంటిదో తెలుసుకోటానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే యువకులకు ఈనాడు ప్రత్యేక ప్రాముఖ్యం ఉండటానికి మరొక కారణంకూడా ఉన్నది కొన్ని దేశాలలో ముఖ్యంగా ఆఫ్రికాలో తమతమ దేశాలను నడుపుతున్నదీ యువతరం వారే మరికొన్ని దేశాలలో కీలకమైన అధికార పదవుల్లో యువకులున్నారు. చదువు పూర్తి కూడుగించిన కొన్ని సంవత్సరాలకి వీరు అధికారులుగా ఎన్నికైనవారున్నారు.

ఉదాహరణకు కెనెడీ కాంగో ఉన్నారు. ఆయన వయసు ఇప్పుడు 29 కన శేషవ పడినుంచి ఉత్తర రొడీషియా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆ విధంగా స్వతంత్ర ఉత్తర రొడీషియాకు ప్రధాని అయితే అతన్ని తనుఆయన సంపాదించుకొన్నారు కూడగనిశా విదేశాంగమంత్రి అస్కార్ కంటోనా వయస్సు 32 సంవత్సరాలే అంగోలా తిరుగుబాటు నాయకుడు యోనాస్ సావింబి 30ఏళ్ళ యువకుడు. స్వతంత్ర గినికి పిక్టోరియా అధ్యక్షుడు అయినప్పుడు ఆయన కూడా దాదాపు ఇదే వయసులో ఉన్నారు.

కెన్యా వ్యాయశాఖ మంత్రి టామ్ మ్బోయా చాల సంవత్సరాలపాటు దేశ అగ్రనాయకులలో ఒకరుగా ఉంటున్నారు ఈయన ఇంకా 40లోపు వయస్సులోనే ఉన్నారు కాంగో నాయకులు జెస్టిన్ కొంబోకో జనరల్ జోసఫ్ మొబుటూలు కూడా ఈ వయసువారే.

ఇట్లా చాలపేర్లు చెప్పవచ్చు ఆఫ్రికాలోనే కాక ఇతర దేశాలలో కూడా ఇట్లా యువకులు నాయకత్వం ఉన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఫిలిప్పైన్స్ ఆర్థిక మంత్రి రూఫీనో హెర్నాండెజ్ వయస్సు 38సంవత్సరాలే. సైడల్ కాస్ట్రో క్యూబా ప్రధాని పదవిని పట్టుకొన్నప్పుడు ఆయనకు 32 ఏళ్లు ఇంకా ఇట్లా చాలమంది ఉన్నారు.

నేటి ప్రపంచ నాయకత్వంలో కనపడుతున్న ధోరణులకు ఇవి ఉదాహరణలు. అయితే గతంలో అమెరికాకు కూడా ఇట్లా యువకులు నాయకత్వం వహించిన సందర్భాలున్నాయి. తామస్ జెఫర్సన్ అమెరికా స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా రచించినప్పుడుఆయన వయస్సు 33 ఏళ్ళు మాత్రమే. అలెగ్జాండర్ హామిల్టన్ తన 30వ ఏటనే ఫెడరలిస్టు పత్రాలు అనేకం వ్రాశారు కేస్స్ మాడిసన్ తన 36వ ఏటనే మిగతా ఫెడరలిస్టు పత్రాలు వ్రాశారు.

ప్రెసిడెంటు కెనెడీ తన ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులకు యువ నాయకులను నియమించారు. ప్రెసిడెంటు జాన్సన్ ప్రభుత్వంలో కూడా ఈ ఆచారం కొనసాగుతుందనటంలో సందేహం లేదు.

నేటి ప్రపంచంలో యువకుల ప్రాముఖ్యాన్ని చెప్పటానికి ఒకఅంశంగా ఈ యువ నాయకులను పేర్కొనటం జరిగింది. ఇప్పటి చరిత్ర ధోరణిని బట్టి ప్రపంచ వర్ధమాన దేశాలలో మరికొన్ని దశాబ్దాల వరకు యువ మేధావులు, విద్యార్థులు, యువ కార్మిక నాయకులు యువ రాజకీయ నాయకులనుంచే నాయకత్వం లభిస్తుంటుందనిచెప్పవచ్చు.

స్వేచ్ఛా ప్రపంచం గురించి మ ట్లాడే వారంతా ఈ యువకులను గురించి, వారేమి చేస్తున్నారు, ఎక్కడ ఉంటున్నారు, ఎట్లా ఆలోచిస్తున్నారు, ఏమి అంటున్నారు అనే విషయం గురించి ఆలోచించాలి,

ప్రపంచంలో అనేక దేశాలలోయువకులు ఈనాడు పాతయథానిధి తత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నారు. దారిద్ర్యం, నిరక్షరాస్యత, హింసలు శతాబ్దాలుగా గూడుకట్టుకొని ఉండటానికి కారణమైన అచారాలమీద, వద్దతులమీద వారు తిరుగుబాటు చేస్తున్నారు

అయితే ఒక ముఖ్యాంశాన్ని గుర్తుంచుకోవాలి. యువకుల మాట చెల్లితీరుతుంది. ఏదో ఒక పద్ధతిలో వారి ఆదర్శాల లక్ష్యాలను వారు పొందించుకొని తీరుతారు. తియ్యని కలుర్లు, సాధారణ నినాదాలు వారికి తృప్తి కల్గించవు తడబడుతున్న ప్రభుత్వాలను పడగొట్టాలను పని చేయగలరు, మరింత మంచిదీ, మరింతపరిశుద్ధమైన ప్రపంచంలో భాగస్వామ్యాన్ని వారు గెలుచుకుంటారు.

అమెరికా కూడా వారి విప్లవంలో ఒక భాగమే. అమెరికన్లు విప్లవానికి వారసులు.ఏదో ఒకమార్గంలో-మార్గాన్ కార్టానుంచి అమెరికన్ విప్లవంరాశా అమెరికన్ ప్రజలు, వారి పూర్వీకులు ఆయా కాలాలకు అవసరమైన మార్పులను సాధించుకొన్నారు.

అంతేకాదు. మార్పులకు అనుగుణమైనతమ అవసరాలకు అనుగుణమైనప్రభుత్వ వ్యవస్థను వారేర్పరచుకొన్నారు

ఒక కెనడా రాజకీయవేత్త అన్నట్టు "ప్రజాస్వామ్యం, కొన్నిజాతీయ ఆర్థిక వ్యవస్థలకు సహజ మూలాధార మగు ఆధ్యాత్మిక గీత వంటిది" అని అమెరికన్లు గుర్తించారు.



మాండ్యా వ్యవసాయదారులతో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి గోదాములలో ఎరువులను నిలువ చేస్తున్న దృశ్యం

రైతులకు కావలసిన వస్తువు లన్ని సరఫరాచేసే ఈ సంఘపు దుకాణంలోని ఒక విభాగంలో వ్యవసాయపుపనిముట్లని అమ్మకం.

ఆదర్శప్రాయమైన మాండ్యా సహకార సంస్థ

మైసూరు రాష్ట్రమందలి మాండ్యా జిల్లాలో మాండ్యా తాలూకా ఉంది. 1943లో-రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత-అక్కడి రైతులకసరమయిన విత్తులు, ఎరువులు లభించేవి కావు. తియ్యం, ఉప్పు, పంచదార మొదలయినవాటికి ధరలు హెచ్చిపోయాయి ఇట్లా రైతుల అవసరాలను పసిగట్టి ఆ వస్తువులను చాచేయడం, వాటి ధరలు పెంచడంవంటి-అన్యాయాలు చేస్తూ మన్యువున్న వర్తకులను గమనక తొలగించే సమర్థ తిరిగోయింది-అని నిర్ణయించుకున్నాడు అక్కడిరైతు శ్రీ కె. వి. శంకరగౌడు. సహకార పద్ధతి మీద విపరీతమైన నమ్మకంగల శంకరగౌడు కొందరు మిత్రులతో కలిసి 15-8-1948 నాడు "మాండ్యా సహకార సంఘాన్ని" మాండ్యా పూరిలో స్థాపించారు. ఈ 16 సంవత్సరాలలో ఆ సంఘం ఎంతో అభివృద్ధి చెందింది. రైతులకెన్నో పొదుపులు కల్పించింది.

"రైతుకు కావలసినవన్నీ సరఫరా చేసి, అతడు పండించిన దానికి న్యాయ సమ్మతమైన ప్రతిఫలాన్ని ఇవ్వాలి"-అన్న దేమాండ్యాసహకారసంఘపుతత్వము అమేరకు ఈ సంఘము వ్యవసాయ పని ముట్లు, సిమెంటు, పంచదార, బట్ట మొదలుగాగల 2000 రకాల వస్తువులను కాలూకాలోని రైతులందరికీ 40 సర్వీసు కోఆపరేటివ్ సొసైటీలద్వారా సరఫరాచేస్తుంది. గత సంవత్సరం మాండ్యా సహకార సంఘం రైతులకందచేసిన వస్తువుల విలువ 78 లక్షల రూపాయలు. కాని ఈ సంఘం చేసిన మొత్తం వ్యాపారపు విలువ రెండు కోట్ల రూపాయలకు దాటింది.దాదాపు 8.14 000 రూపాల విలువమేరకు రైతులు పండించిన వస్తువులను నిలవలో వుంచుకుంది. రైతులకు, పొలంమీది వారి పైరులు కాగట్టుగా-ర్ లక్షల రూపాయలు ఋణాలుగా ఇచ్చింది ఈసంఘం

ఇంతటితో ఆగక ఇంకాఎన్నో విధాల ఆ ప్రాంతపు రైతులకుసాయంచేస్తుంది. ఈ సహకార సంఘం రైతులు వారి పంటలను నిలవ ఉంచడానికిపొక ర్యాలు కల్పించింది అందునిమిత్తంగోదాములు ఎనిమిది చిన్నవి. ఏడు-పెద్దవి నిర్మించింది. పోయిన యేడాది 50,000 క్వింటాలుల వడ్లూ, 25 000 క్వింటాలుల వేరుసెనగా ఈ గోదాములలో నిలవచేయబడ్డాయి. మాండ్యా సహకార సంఘం వడ్లను ఆడించే మరలను మూడు గానుగుల్లనూ స్థాపించింది. ఉప్పుడు బియ్యం తయారికిపన్నాహాలు చేస్తూంది. ఇరవైవాడు చెక్కపట్టీలు, గొర్రెలు, కలుపుతీసే పనిముట్లను మొదలయిన వ్యవసాయపు పనిముట్లను తయారు చేసే "వర్క్‌షాప్"ని ఈ సంఘం ఏర్పాటుచేసింది. పైర్లమీద మందులు చల్లే చేతి స్ప్రేయర్లూ, విద్యుత్ శక్తిసాయంతో నడిచే స్ప్రేయర్లూ మాత్రమేగాక చిన్న ట్రాక్టర్లనుకూడా ఈ వర్క్‌షాప్ పూనుకుంటున్నది.

ప్రభుత్వ వ్యవసాయశాఖ వారి సాయంతో ఆ ప్రాంతంలోని వివిధ పైర్లకు సరిపడేట్లు-ఎరువులమిశ్రమాన్ని కూడా మాండ్యా సహకార సంఘం తయారుచేయజారంభించింది ఈ సంవత్సరం 5000 టన్నుల ఎరువుల మిశ్రమాన్ని తయారు చేయనిశ్చయించింది. ఎరువుల వాడకాన్ని గురించి ఈసంఘం రైతులు పొలాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేసింది రైతుకు ధరవరలు నిమిత్తం ప్రతి దినమూ ఈ సంఘం ధరల పట్టీ తయారుచేసి పరఫరా చేస్తుంది. చిన్న రైతులపంటలు యావత్తూ కొనిచేసి వారిని ఆదుకుంటుంది. గత సంవత్సరం 28000 క్వింటాలుల వడ్లనీ విధంగా కొన్నది.

పొలాలనుండి పంటలను గోదాములకు చేరవేయడానికీ, సంఘపు దుకాణం నుంచి గోదాములనుండి విత్తనాలు ఎరువులు, పనిముట్లు, వగైరాలను వస్తు సొసైటీలకు అందజేయడానికీ ఈ సంఘానికి ఏడు బండ్లున్నాయి.

ఇన్నిరకాల సేవను కాలూకాలోని అందరి రైతులకూ అందచేస్తుంది మాండ్యా సహకారసంఘం సంఘసభ్యులయితే వస్తువులను అప్పుపెట్టి తీసుకోవచ్చు. ఇతరులయితే డబ్బుతెల్లించిగాని కొనుక్కోలేరు, ఈ సంఘపు 16 ఏళ్ళ చరిత్రలో ఏ అప్పువిషయంలోనూ ఈ సంఘం కోర్టుకెక్కవలసి రాలేదు! కష్టం అందరితోనూ సరళంగా మాట్లాడి. వారికి పాయంచేసి, వారి నమ్మకంపొంది నెమ్మదిగానే వ్యవహారాలన్నీ తేల్చుకున్న ఈసంఘం- మనదేశంలోని సహకార సంఘాలన్నిటికీ ఆదర్శప్రాయమైనది.

1962 లో మాండ్యా జిల్లాలో వ్యాధిప్రభావము ప్రవేశపెట్టబడినపుడు-ఆపథకానికి మాండ్యా సహకారసంఘం ఎంతో మద్దతునిచ్చింది.

ఈ సహకారసంఘంయొక్క సేవలను తెలుసుకున్నకొద్దీ ఆశ్చర్యం వేస్తుంది. కాని ఇన్ని అద్భుతపనులూ ఏ గ్రామరైతులయినా పాదించవచ్చును, అందుకు కావలసిందల్లా "రేయిరేయి కలుపుదాం" అన్న సహకార భావమే! సహకారంద్వారా సర్వరంగాలలో రైతులు సమృద్ధిని చెంది సౌఖ్యంపొందగలరు.

ఒక ఆధునిక కవి అన్నట్లు—

"మనమందరమొకటై చేయికలిపితే
ఎదురేమున్నది? మనకు కొదవే
మున్నది?"

వి "ప్రవరో" పాఖ్యానం

(8వ పేజీ తరువాయి)

వెళ్తున్నాను. మరోలా భావించడంలేదు? ... ఈ మలుపు తిరిగితే....దగ్గరలోనే ఓ శ్వరకుంట గృహముంది. (హోటల్) అని తప్పించుకోవడం

నడివీధిలో కలిస్తే చూడనట్లే సందులో పడిమాయవడం పాపం!

ప్రవరా కుమార్ ఏంచేస్తాడనీ.... ఇలా చుట్టదిశం కల్పుకొంటూ వచ్చే వాళ్ళను చూసి.... తిండులాల ధ్యంసన ఎంతకని ఓర్చుకుంటాడూ....!ఇంతింతై ఇల్లంతై .... గల్లంతై ... పోతున్నాయి అప్పులు పుట్ట తుదకు తన్ను అమ్ముకున్నా ఎవడూ తీసికోడనే ధీమా ఒహటుంది. సందుకనుకుంటూరూ.... ఈ వస్త్రాలు ఎవరికాకావాలనుంటుంది. ఇక స్నేహితులైతే తప్పదు. ఆ వాళ్ళలు తనకంటే ఓ రెండాకులు ఎక్కువ చదువుకున్న వాళ్లేగా. ఇహఅది భరించక తప్పదు.

* * *

ఏటి కాల్వలో మున్కలు వేసి, శుభ్రంగా బట్టలు ఉతుక్కొని ఇసుక తిన్నెలపై ఆరవేసి, సమీపంలోని మామిడి తోపులోకి దారితీశారు మిత్రబృందం తోపులోకి వెళిందే తడవు ఈ కోతిమూక, కోసికొమ్మచ్చులు మొదలెట్టింది.

ఒహాడు మామిడి పిందెల్ని పూవుల్ని కోసుకుని గాఢంగా ఆఘ్రాణిస్తూ క్రిందికి గిరాటు వేస్తున్నాడు. ఒక ప్రబుద్ధుడు అతికష్టంమీద తుమ్మెదలను పట్టుకుని రెక్కలు విరుస్తూ చిత్రహింసలు పెడుతూ వినోదిస్తున్నాడు. ఇంతలో ఎవడో పడసిగా "హాక్" మని తుమ్మాడు. ప్రవరుని మనస్సెందుకో శంకించింది. పడమకన్ను కొంచెం అదిరింది అంతే.... ఒకడు కొమ్మ ఇచ్చుకుని బలంగా ఊపేశాడు.దభీమని ఒకడు నేలకూలాడు "పడ్డేమైనా విరిగిందర్రా!" వాన్ని పరీక్షించి, మెల్లగా నడుపుకుంటూ దేటి కొచ్చేసరికి ఎక్కడిదో పాడు పశువులు నీళ్ళు త్రాగి పోకుండా తెల్లని బట్టలను పేడ కాళ్ళతో తొక్కి పాడు చేశి మరి పోయాయి

"గతం గోష్ఠిన కర్తవ్యం" అనుకంటూ బిందెనెత్తి నెట్టుకుని వస్తూంటే ఓ "ఆస్ట్రాయఫట్" ఎదురయ్యింది. అన్నీ ఆపశకునాలే! ఇంట్లో యివ్వళ్ళ పదో మూడుతుందని త్వరత్వరగా వస్తూ ద్వారంలోకి ప్రవేశించే సరికి "ఠపా" మనీ నెత్తిమీదిబిందె ద్వారబంధానికి తగిలి జోర్లా పడ్డాడు ప్రవరకుమార్ బిందె లొట్టలోయి ఇల్లంతా నీటి ఏడుగైంది

మెల్లగా లేచి నీళ్ళన్నీ తుడుచుకుని మహానసంలోకి వెళ్లేసరికి ఇంకా పొయ్యిలో పిల్లి పడుకునే ఉంది.

తుద్యాధలో ప్రకృతాన్ని మర్చిపోయిన మన సోమయాజి "ఏమేవ్" అని గట్టిగా కేకివేసరికి "పెరటిలోంచి మహాకాళి ప్రత్యక్షమై ఇంట్లోని మడుగును చూస్తూనే మండిపోయింది.

ఇంకా, నామొహమేం చూస్తారూ? పక్కింటికెళ్లి నిప్పుడుక్కురండి! ఎదిరించే శక్తి సన్నగిల్లింది. చిత్తమంటూ అమ్మగారిని రామకంటూ పిడక తీసుకరావడానికి పెరట్లోకి వెళ్లాడు. అంతే మన యజ్ఞగారి అవస్థ వర్ణించలేం?? అయ్యోయ్!! కారాత!!! ఉండండి... ఏం ముట్టకోకండి! ప్రవరునికేదో అర్థం కాక నిశ్చేష్టుడై పోయాడు. మీ కపలు బుద్ధుందా! వెల్లి స్నానంచేసిరాండి! ఎందుకూ....! కళ్ళల్లో నీళ్లు సుళ్లుతిరుగుతూంటే.... జీరవోయినగొంతుక కీచుమంది.

అయ్యోయ్! ఈ మాత్రం మెదడు మీకసలులేదా! లేకచాసిస్తానే ఇంతమట్టి అజాంధ్యంతీసి,స్నానంచేసి చచ్చునరాండి! అప్పుడో పన్నెండవుతోంది ఆ..... సవ్యాసం పుచ్చుకోమంటున్నా వా?? అయ్యయ్యో!!చెదవుదురుగుబొలుసున్నట్టే బుర్రను తొలిచివేస్తున్నా రే....! ఈ మాత్రం తెల్సుకోండీ! "నేనవతల ఉన్నానని బాబోటితోనే అన్పించాలా?? ఇహం..... కాలు మీలాంటి బృహస్పతులుంటే.... వాడి రాజ్యం అగ్నిలోపోసిన ఆజ్యమే!!

ప్రవరా కుమార్ పటికి వెళ్లితిరిగి గొచ్చి....పొయ్యిమీద పెట్టేవరికి మధ్యాహ్నం మూడు గంటలు దాటింది.

వినుక్కుంటూ.... నణుక్కుంటూ గంజివార్చేటయానికే.... ఎవడో.... సంతారం బ్రాహ్మడిట! వాడు తగలబడ్డాడు. అలో....! లక్ష్మణా!! యని మళ్ళీ వారిపేరుతో రెండు గొట్టాల బియ్యం తిరిగి పొయ్యి మీద వేసేసరికి ఆ బ్రాహ్మడు. సంపృష్టం....గవాళం పారాయణ గ్రంథాలు.... తెల్లకంబలి వగైరాలతో దర్శనమిచ్చాడు, వాన్ని వాల్లు తిట్టుకొనేంతలో.... బిందె బావతు బురదలో జారి.... పడబోయి, స్వశక్తి మీద నిలబడి ఇదేం "జంఝాల పటలమండీ!" రాగంతీశాడు. అసలే క్రోధంతో వేగిపోతోన్న ప్రవరుడు.... దాంతో....అదంతా మీకెందుకండీ అది మహకుటుంబ జంఝాలం" మా అవస్థలతో మమ్మల్ని చావనీయక మీరు కూడా ఈ రొంపిలోకే దిగబడ్డారు. ఏ మహా సౌఖ్యమనుభవిదామనీ....కాస్త వ్యంగ్యంగానే అన్నాడు.

ప్రవరుని వంట సిద్ధమైంది. కానీ.... ఇంకా ఆ భాందసుడు ముక్కు పట్టుకునే కూర్చున్నాడు. ఆకలితో నకనకలాడిపోతున్న మన కథా నాయకునికి పట్టరాని ఆవేశం. కోపిధం. వగైరా, అరిషడ్వర్గాలు ప్రాణి ధర్మాలు అన్నీ ఒక్కసారే విజృంభించాయి.

ఎంతకూ తెగి చావదు వెధవ కొంగ జపం అందుకేనేమో! "బుద్ధి జాడ్యమని తోన్నాదుల్" అని కసికొద్దీ తిట్టుకున్నాడు. అయ్యా! మీ నేమం అవడమే ఆలస్యం! "వెక్కిరింపుగా అన్నాడు. దాంతో ఆసంధార బ్రాహ్మడు కళ్ళు తెరచి నాయనా! మీరు గృహస్థులు. మీభాగ్యంలేమని వళ్ళాడిందెద? ఇలా ఇంటికి వచ్చిన వారికి నేతికో నీళ్ళుపోస్తే.... స్వర్గాలు మోజాలు.... అన్నీ కళ్ళజేసుకుంటారు. మాకా యోగం లేదు. ఏంచేస్తాం మా అవస్థ ఇలా పడ్డింది దేశాలు తిరిగి టిపికలేక ఆవేళ భోజనాలయ్యేసరికి కృష్ణుడు కొండమీదున్నాడు సూర్యుడు.

మీరు మనులేవా?! అయినా.... అవేం పాడు బుద్ధులు.... ఇక్కడికీ వాలుగు వసంతాలు చవిచూశారు. ఇంకా తిరలేదా తృష్ణ. ఏమిటే....? ఎందుకలా అపనిందలు వేస్తావ్? నొళ్ళు కొవ్వెక్కింది అయ్యో! అయ్యో! చూశారా! నేనేనా? అపనిందలు వేసేది. ఊరంతా కోడై కూస్తుంటే మీకేలా వినపడుద్ది. ఆ వగలాడి ఒకర్తే దాపురించింది నా గంధానికి మీకు నిగ్గులేకపోతేదానికి నాఉందొద్దు ఏమిటే.... ఎవర్నంటున్నావ్? ఆమాటా?

ఇంకవతి....అరే... ఆ బోగందిలేదు. ఆ వరూధినీ....ఆ.... ఏంకూస్తున్నావ్ జాగ్రత్త దాని పేరెత్తావో? నీ పళుగ్రాలగొడతా! ప్రవరుడు.... ఈ బాటి కొక సంపూర్ణ పుంస్త్వాన్ని చేకూర్చుకున్నాడు.

బ్రహ్మకపాలం వెళ్లాలనే గాఢాపాంక్ష దానికొపా ప్లాన్ వేశాడు, డబ్బులేకుండా వెళ్లాలంటే.... కైవారాధారత సమాతిక్రమణ.... కొంతభూమి దురాక్రమణ....దేశం మేల్కొల్పింది. వీరులు మేల్కొన్నారు. భారత సైన్య సమీకరణ.... ఇల్లాంటి వార్తలు ప్రవరుణ్ణి ఉత్తేజితం చేశాయి. వెంటనే ఆంధ్రరాజధానికి వెళ్లేడు సైన్యంలో చేరడానికి....కాని....అక్కడ కూడా అపజయమే ఎదురుతిరిగింది. హార్డ్ .... లక్ ....సర్వసాల్టీ చాలదు. గోబ్యాక్ వరే అతీమీలో తేలిపోయింది. మొన్న ఓ ప్రకటన వచ్చింది. (అన్న పూర్ణ) యాత్రా స్పెషల్ " త్వరపడండి! సకల తీర్థ స్నానములు కాగలవు. హిమాలయాన్ని చూసే అవకాశం ఇహ మళ్ళీ దొరకదు. ఈ విషయం ప్రవరునిమనస్సుపూర్తిగామార్చివేసింది. అనలు ముఖ్యంగాబ్రహ్మకపాల క్షేత్రం గురించీ. తరువాత అకాశగంగాగమన గలుతు. వరే.... ఏలాగైతేనేం? ఒక బాటి రాత్రి....భార్య పోమిదేవికి చెప్పకుండానే.... వరూధినితోపహా.... మిన్నులు వడ్డకోటికి పొలకేయబడ్డాడు.

రోదసిలో మనిషి ఎక్కువ కాలం ఉండటానికి తగు పరిస్థితుల కల్పన

కృత్రిమ రోదసీవాతావరణంలో ఎక్కువ కాలం ప్రయాణం చేసే ప్రయోగాలను సోవియట్ శాస్త్రజ్ఞులు జరిపారు. ఈ ప్రయోగాలలో "రోదసి యాత్రికులు" గాలి చొరబడని గదులలో 10 మంది 120 దినాల వరకూ వున్నారు. అందులో వున్నప్పుడు వారికి కొదిగా ఐయోడైడ్ రేడియేషన్. ఉష్ణోగ్రతను ఎక్కువ చేయడం, వివిధ రకాల శబ్దాలు వినబడేటట్టు చేయడం మొదలైన ప్రయోగాలు కూడా జరిగాయి. ఈ ప్రయోగాలవల్ల రోదసి నౌకలో ప్రాణులు వుండడానికి ఎంత బాగా ఏర్పాట్లు చేయగలమో మనకు ఎక్కువగా తెలిసింది.

ఈ ప్రయోగాలలో కొన్ని విషయాలు రుజువు అయ్యాయి. అవేమిటంటే శాలం గడిచినకొద్దీ మనిషి చర్మానికి సూక్ష్మ క్రిములను నిరోధించే శక్తి కొంత తగ్గిపోతుంది దానిపై మైక్రో సూక్ష్మజీవులు ఎక్కువఅయినట్లు తెలుసుకోబడింది. గాలిలోని మైక్రోబ్స్ కూడా ఎక్కువ అయాయి. ఉదాహరణకు ఒక ప్రయోగంలో 28 రోజుల తరువాత గాలిలోని మైక్రోబ్స్ సంఖ్య ఎన్నో రెట్లు పెరిగినట్టు తెలుసుకోబడింది

ఆ పరీక్షలలో మొదటి దశలో చర్మపు పైపొరలో శక్తి క్షీణక్రమం ఎక్కువ అయింది. వెలుతుపట్ల నేత్రేంద్రియ జ్ఞానం, చలనేంద్రియజ్ఞానంవేగం సన్నగిల్లాయి మొదటి 10-13 రోజులలోనూ గుండెకాయ చేసేపనిలో కూడా కొన్ని మార్పులు వచ్చాయి. నిద్ర సరిగా పట్టేదికాదు. కాని ఆ తరువాత శరీరం కొత్త పరిస్థితులకు అలవాటు పడిపోయింది. క్రమంగా అవయవాలు మామూలుగానే పనిచేయజారంభించాయి.

ఆ కల్పిత రోదసీ వాతావరణం నుంచి బైటికిరాగానే శరీరంలో మరల మార్పులు సంభవించాయి. కాని వాటికు వెలలపాటు జరిగిన పరీక్షలవల్ల తేలినదేమంటే, సూక్ష్మ క్రిముల నుండి హానికరమైన రసాయనిక మిశ్రమాల నుండి, చర్మాన్ని అల్ట్రా వైలెట్ కిరణ ప్రభావం నుంచి కాపాడేటందుకుగాలిని మరింత పరిశుభ్ర పరచడం ద్వారాను, విటమినులను ఎక్కువ ఇవ్వడంద్వారను, కొన్నిరకాల వ్యాయామాలు చేయడం ద్వారాను ఆ మార్పులను తగ్గించవచ్చు.

శుక్రుని ఉపరిభాగస్వరూపం

యుక్రెయిన్ రాష్ట్రంలోని ఖార్కోవ్ విశ్వ విద్యాలయానికి చెందిన ఖగోళ పరిశోధన కేంద్రం వారు శుక్రగ్రహాన్ని ఫొటోతీశారు. అర్థాన్యమై ఆ ఫొటోలలో శుక్రుని ఉపరిభాగం మీదన ఒక పెద్ద వల్లనిమచ్చ ఉన్నట్టు తెలియజేస్తున్నాయి. సూర్యోదయానికి ముందు అల్ట్రా వైలెట్ కిరణాలలో ఆ ఫొటో తీయబడింది.

ప్రముఖ సోవియట్ ఖగోళశాస్త్రజ్ఞుడైన ఎకడమీషియన్ నికోలాయ్ కార్డాషోవ్ అభిప్రాయం ప్రకారం, శుక్రుని ఉపరిభాగంచుట్టూ ఎల్లప్పుడూ దట్టంగా కమ్మివుంటూ అది ఎలావుందో మనకు కనబడకుండా చేసే మేఘాలు ఒక చోట విడిపోవడంవల్లనే మనకా మచ్చ కనబడుతోంది

ఆ మచ్చదగ్గరే మన శుక్రగ్రహపు ఉపరిభాగంలో ఒక భాగాన్ని చూడగల్గుతాము. భూమికి అన్నిటికంటె దగ్గరలో వున్న గ్రహం శుక్రగ్రహమే.

అమెరికన్ ఖగోళ శాస్త్రజ్ఞుడు రాస్, అల్ట్రా వైలెట్ కిరణాలలో తీసిన ఫొటోలలో కనబడే చిన్న చిన్న వల్లని సమూహాలను కనిపెట్టిన వంగతిని యుక్రెయిన్ శాస్త్రజ్ఞులు గుర్తుచేశారు. రాస్ అభిప్రాయంలో ఆ వల్లని మచ్చలు. మేఘాలమధ్య ఏర్పడే ఖాళీలు. వాటిసంబంధ మనేవమపు వచ్చని మేఘపు పొరలను చూడవచ్చు ఆ పదువు వచ్చని పొరలు శుక్ర గ్రహంమీద వుండే వాతావరణం ధూళి మేఘాలని రాస్ వివరించారు.

"కార్కోవ్ ఖగోళ పరిశీలకేంద్రం వారు ఇదివరలో అల్ట్రా వైలెట్ కిరణాలలో తీసిన ఫొటోలలో కూడా ఆ మచ్చలు కనిపించాయి. కాని ఇప్పుడు కనబడినంత పెద్దమచ్చ ఇదివరకెన్నడూ కనబడలేదు" అని వాళ్ళు చెప్పారు అన్నాడు.

ఇప్పుడు తీసిన శుక్రగ్రహ ఛాయాచిత్రాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆ గ్రహం మట్టూ అలుముకుని వుండే మేఘాలను గురించీ, అక్కడి వాతావరణాన్ని గురించీ కొంత సమాచారం తెలుస్తుందని అని ఎకడమీషియన్ కార్కోషోవ్ తన అభిప్రా